# MASTER C.V.V.

***B.R.T.R. Yoga Samacharam No. 4 - 10***

Editor : ***P.S.R. Sarma***

Associate Editors :

***R. Krishna Murthy, J. Narayana Murthy***

## CONTENTS

యోగస్కూలు, ఒంగోలు-థియరి నోట్సు..................... 3

ఈక్వినాక్స్.................................................. 14

Major Tripe and MinorTriple .............................. 21

మేజరు ట్రిపులు - మైనరు ట్రిపులు ...................... 29

యోగ శతాబ్ది స్మారక సాధక సమావేశములు ............ 31

మాస్టరు సి.వి.వి.యోగ శతాబ్ది ఉత్సవములు

శివనగరు, వరంగల్లు...................................... 35

MTA నుండి మీడియములకు సూచనలు - సలహాలు,

ఆజ్ఞలు - అనుజ్ఞలు ...................................... 42

May Call Day Celebrations on 28, 29, 30 May 2010 ....... 47

**B.R.T.R. YOGA SAMACHARA KENDRAM**

5-63, R.M.S.Colony, **Tadepalli - 522 501.**

Phone : 08645 - 273740, Cell : 9849530824

**website : www.yogam.org**

C.V.V. (July'10).p65 Shreesai Graphics 2nd Proof 1

## EDITORIAL

యోగ మిత్రుల విన్నపములు పరిగణలోనికి తీసుకొని సెంట్రలు లోటస్ కాంగ్రిగేషను వారు 2010 సంవత్సర మునకు లోటస్ కాంగ్రిగేషను సమావేశములను 2010 అక్టోబరు మొదటి వారములోనే ఏర్పాటు చేసి యున్నారు. వారికి కృతజ్ఞతలు. అన్ని యోగ కేంద్రముల వారు ఈ అవకాశము పురస్కరించుకొని సమావే శములలో పాల్గొని దానిని విజయవంతము గావించు దురని ఆశించు చున్నాము. కమిటి వారి కృతజ్ఞతలు తెలియచేయు చున్నాము.

**- ఎడిటర్**

# థియరి నోట్సు

*(గత సంచిక తరువాత భాగము - 3వ భాగము)*

20-8-'29 :

ఇంద్రిత శుక్ర - Top - పైన

ద్విపతి - Bottom - క్రింద

మిత్రతి - Center - మధ్య (అనాహత)

ప్రాక్టీస్ సమయములో కుండలిని నింపబడుతూ ఉండటము గాలి బయటకు నెట్టి వేయబడటము జరుగుతుంది. అప్పుడు వైబ్రేషన్స్ ఏర్పడును.

.......

కామెట్ అనగా భౌతికముగా తోకచుక్క (ధూమకేతు) ఆధ్యాత్మికముగా దీనినే "సులోచన" అంటారు.

........

స్వాన్ ష్రంకింగ్ అనగా నివృత్తి మార్గములో వెనుకకు తిరుగుట.




Starting Point అనుభవము ద్వారా జ్ఞానమును పొందుట. అనుభవము కొరకు బయలుదేరిన చోటునుండి వచ్చిన అణువు



C.V.V. (July'10).p65 Shreesai Graphics 2nd Proof 2

యధాస్థానమునకు పోలేక ప్రక్కకు మరలి సమాంతరముగా పైకి ప్రయాణించి 84 బ్రహ్మాండములను సృష్టించి ఆ తరువాత పైన (M.T.A.) యం.టి.ఏ.గ నిలిచినది. మొదట బయలుదేరినది అన్నింటికి పైన ఉండగ (పతి) చివరగ వచ్చినది క్రింద అడుగు భాగమున వున్నది (ద్విపతి). మూడు కోటింగ్స్ లేక పొరలు పూర్తి అయిన తరువాతనే మనకు తెలిసిన సృష్టి ప్రారంభమైనది. అంతవరకు సృష్టి జరుగలేదు. అనుభవము మాత్రము గడించినది. ఇప్పుడు జరుగుచున్న సృష్టి అంతయు నాల్గవ కోటింగ్ (నాల్గవ బ్రహ్మాండము) లోనిదై వున్నది. ఈ సృష్టిలో అత్యున్నత జీవి ఐన మానవునికి అమృతత్వము శాశ్వతత్వము కలిగించుట కొరకు మన యోగము వచ్చినది.

21-8-'29 :

కుండలిని చరిత్ర అంతా 'టి' కోర్సులో ఉన్నది.

ఒంగోలు మాస్టరు గారు సాధకులను రెగ్యులర్‌గా స్పెషల్ నెం.1 ప్రాక్టీస్‌ను గంటకు 120 సార్లు చేయమని ఆదేశించినారు.

.......

నాల్గవ కుండలినిలో 82వ స్థితి (స్టేజ్) జరుగుచున్నది. ఇంకా 2 స్టేజెస్ జరుగవలసియున్నది.

సనత్కుమారులు - 16 సం॥ల నిత్యయౌవనవంతులుగా ఉండెడివారు.

మానవులు అమృతత్వము పొందిన తరువాత వికాసము (డెవలప్‌మెంట్ ఆగిపోదు). అప్పుడు జరిగే దానికి పరిమితి

లేదు (unlimited) ప్రస్తుతము దీనిని గురించి ఇంతకంటే ఎక్కువ ఏమియు చెప్పనవలవి కాదు.

26–8–'29 :

మాస్టర్ గారు ఈక్రింది విషయములను వివరించిరి.

1) డిప్లొమ పాయింట్, 2) వైటల్ ప్రాణ, 3) నిశ్వాసము (Breath out), 4) గాసియస్ ఫిగర్, 5) గమ్యము.

28–8–'29 – సా॥ గం॥4.00 పాదముల నుండి శిరస్సు వరకు "పృథివ్యాపస్తే వాయు రాకాశాత్' (అనగా భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశము) పంచభూతముల ఉనికి గమనించ వచ్చును (సరిపోవును).

........

కుండలిని స్టెబిలిటి లేకుండా పనిచేస్తుందా? మాస్టర్ గారు (సి.వి.వి.గారు) ఇనిషియేషన్ సమయములో మా (మీడియముల) స్టెబిలిటిలను తీసికొనినారు. అందుచే మాలో స్టెబిలిటి లేకుండగనే కుండలిని పని చేయుచున్నది. ఈ సందర్భములో మీ అభిప్రాయము తెలిసికొన కోరుచున్నాను.

1) నాకు కూడ 'స్వామి' (K.M.) గారివలె, చెప్పుటకు అధికారమున్నదా?

2) మీలోని స్టెబిలిటిలను తీసికొనగా మీరు కూడా కుండలినులతోనే కొనసాగుచున్నారని నేను ప్రస్తుతము ధైర్యముగా చెప్పకలనా? – ఒక విధంగా స్టెబిలిటి (జీవాత్మ)ని గాసియస్ ఫిగర్ (మహాకారణ శరీరము) అనవచ్చును.



C.V.V. (July'10).p65 Shreesai Graphics 2nd Proof 3







**గోబ్రాహ్మణ తెగ :** సృష్టి ఆది నుండి ఇప్పటివరకు అభివృద్ధి చెందిన జీవులు (Fit souls to this yoga) 17 లక్షలమంది ఉన్నారు. వీరిలో ఎక్కువమంది బ్రాహ్మణులు. న్యూ యోగ ప్రారంభము కాకముందు ముఖ్యమైన ఆరు యోగములు పూర్తి చేసినవారు గోబ్రాహ్మణ తెగ.

26–9–'29 : శరీరములో ఎడమ భాగములో 'ఇడ' వర్కు ఇప్పటికి పూర్తి ఐనది. కుడి భాగమున పింగళ నాడి వర్కు ప్రారంభము కాలేదు. ఆ వర్కు కూడా పూర్తి ఐనపుడు మన శరీరములో జరుగవలసిన వర్కు అంతా పూర్తియగును. యోగ వర్కు జరుగుచున్న కొద్ది, ప్రపంచములో అన్ని రంగములలో అనూహ్యముగా త్వరితగతిని మార్పులు చోటు చేసికొనును. మానవుని తొందరపాటు వలన అజ్ఞానము వలన ప్రపంచము నాశనమైనను, దానిని పునర్నిర్మించకలమనే నమ్మకము మన కున్నది.




A B C D E సెంటిగ్రేడ్ వర్కు

E F ట్రూత్‌మోషన్ (సత్యము చలించు మార్గము) సత్య చైతన్యము

.........

హేలీస్ కామెట్, 27-04-1910 నుండి 04-05-1910 వరకు కనబడింది. ఈ విషయము ఆంధ్రపత్రిక ఫిబ్రవరి 1941లో ప్రకటింపబడినది.

19-10-29 : మాస్టర్‌గారు యోగమును ప్రారంభించుటకు కారణము "ప్యూర్ గ్రేస్" (Pure Grace - 'కరుణ'). ప్రాణమునకు ఇవ్వటమే కాని తీసుకొనుట అనేది ఉండదు. ఖగోళ పరిశోధనాలయములో హేలీస్‌కామెట్ 1909 సెప్టెంబర్‌లోనే కనబడింది. మే 1910 నాటికి అది 'భౌతిక కేంద్రము'ను తాకినది.

........

ప్రపంచములో ఎప్పుడు విరుద్ధ శక్తులు పని చేస్తుంటాయి. ఒకవైపు పోటీతత్వము (తానే లాభించాలనే స్వార్థము) మరొకవైపు సహకార భావము (అందరము ఒకరికొకరు సహకరించు కొందము – అనే భావన) – Each for all and all for each). ప్రతివారు అందరి శ్రేయస్సు కొరకు శ్రమించాలి. అందరు ప్రతివాని క్షేమమును దృష్టిలో నుంచుకొని పనిచేయాలి. అందరు సమానము అనే భావనలో ఆత్మీయత ఉన్నది. ఆధ్యాత్మికముగ వేదాంతపరంగా కూడా మన అందరికి మూలము ఒక్కరే (పరమాత్మ) కనుక మనమందరము సమానమే. సృష్టికర్త కూడా



C.V.V. (July'10).p65 Shreesai Graphics 2nd Proof 4

ఈ సూత్రమును అధిగమించదు. కాకపోతే పరిస్థితులను బట్టి మార్పులు చేర్పులు ఉండవచ్చును.

20-12-29 :

ముందు ముందు త్వరత్వరగా అనేక మార్పులు జరుగనున్నవి. భయపడవద్దు. జాగ్రత్తగా పరిశీలించండి. 18-10-29 తేదీన కె.ఎస్.మూర్తి (మీడియం) గారితో మాట్లాడు చున్నప్పుడు 2 కోతులు ఎక్కడినుండో వచ్చి దగ్గరలో తిరుగు చున్నవి. వీటిని గాసియస్ ఫిగర్స్ అనవచ్చును. సృష్టిలో మొట్ట మొదటగా సృష్టింపబడినది 'కాకి'యే. పూర్తి అంధకారము నుండి బయటికి వచ్చినవి. వాని రంగు గూడా గాఢమైన నలుపు రంగు. దివ్యజ్ఞాన సమాజము వారు కాకులను "సైలెంట్ వాచర్స్" (నిశ్శబ్దముగా పహారా కాయునవి) అని చెప్పినారు. వారి సిద్ధాంతములో కాకులకు ఉన్నత స్థానమున్నది. కాక భుజందర్ చరిత్రలో ఈ కాకుల ప్రస్తావన ఉన్నది. "Pure Love is the silent watcher's work. They will be instructing to the stranger the right path so that they may not go astray".

.........

ఇతరులు బాధలలో ఉన్నప్పుడు జాలితో అయ్యో పాపము కష్టపడుచున్నాడు అని మాట్లాడకూడదు. మాస్టర్ గారు స్థాపించిన అద్భుతమైన యోగ కార్యక్రమమును గురించి పూర్తిగా తెలియ చేయటం భాషకు సాధ్యము కాదు.

........

21-10-29 :

"The sprit which comes out after conquering matter is called TRIPLE that which has three qualities."

ఆత్మ (Spirit) పదార్థమును (Matter) స్వాధీనపరచుకొని (జయించి) బయటకు వచ్చినప్పుడు దానిని (triple) ట్రిపుల్ అందురు. దీనికి మూడు గుణములు ఉండును.

......

ట్రిపుల్

↓

7 అంశలు లేక వైస్‌రాయిస్ (రాజ ప్రతినిధులు)

↓

12 హయరార్కీస్

ఈ పన్నెండింటిలో మొదటి నాలుగు ముక్తిని పొందినవి. అయిదవది ముక్తి ద్వారము వద్ద ఉన్నది. మిగిలిన ఏడు ప్రస్తుతము సృష్టిని నడుపుచున్నవి.

1) ఆత్మ, 2) బుద్ధి, 3) మనస్సు, 4) రూప ప్రిన్సిపుల్, 5) అహం ప్రిన్సిపుల్, 6) అగ్నిష్వత పిత్రీస్ (గుణము, జ్ఞానము ఇచ్చునవి), 7) బరిషత్ పిత్రీస్ (భౌతిక శరీరమును ఇచ్చునది).

20-08-1917 :

మన యోగ వికాసము ఒక్కసారిగా జరుగదు. అది క్రమ క్రమముగానే జరుగుతుంది.



C.V.V. (July'10).p65 Shreesai Graphics 2nd Proof 5

........

కాలము (Time) అనగా Turning the future into past. భవిష్యత్ భూతకాలములోనికి మారుటయే కాలము. భూత, భవిష్యత్ కాలములు మాత్రమే ఉన్నవి. వర్తమానము అనేది లేదు.

26-12-1929 :

సాధకులు అన్ని రకములైన అనుభవములు తీసుకొనవలసి ఉంటుంది. వీనిలో కొన్ని మంచివి ఉండవచ్చు మరికొన్ని చెడువి, నీతిబాహ్యములు అయినవి కావచ్చు. అనుక్షణము సాధకుడు తన అనుభవములను గమనించాలి. యధాతథముగా స్వీకరించాలి. తనకు కల్గిన కొన్ని ఆలోచనలను సత్యమని నమ్మి స్వేచ్ఛతో అమలుపరచరాదు. నిజానికి ప్రపంచములో ఇది మంచి ఇది చెడు అని గిరిగీచి చెప్పనలవి కాదు. అన్నీ అనుభవములే. సాక్షీమాత్రునిగా అన్నిరకములైన అనుభవములను స్థితప్రజ్ఞతో స్వీకరించటము సాధకుని అత్యున్నత స్థితికి తార్కాణము. ప్రతిదీ భగవదేచ్ఛతో జరుగుచున్నది అనే భావనకు సాధకుడు అలవాటు పడాలి. ఒక విధముగా ఇది కష్టమైన విషయము. నూతన యోగ సాధకులు అవగాహన లోపము వలన ఒక చీమను చంపి ఇది నేను భగవత్సంకల్పము కనుక చేశాను అనుకోవచ్చు. అతడే ఒక బీదవానికి సరియైన సమయములో సహాయము చేసి నేను దానము చేశాను. సహాయపడ్డాను అని అహకరించటము జరుగుతుంది. ఇలాంటి పొరపాట్లు

జరుగకుండా ఉండాలంటే సాధకుడు సాధ్యమైనంత వరకు ఆదర్శప్రాయమైన శీలము (నడవడి) కల్గివుండుటకు కృషి చేయాలి. ఒకరు తనను వేలుపెట్టి చూపేటట్టుగా నడుచుకోరాదు. అలా సాధన చేసిన ఎడల క్రమక్రమముగా సాధకుడు ఆదర్శ స్థితికి – స్థితప్రజ్ఞ కలవానిగా తయారవుతాడు. కనుక మనము గమనించవలసినదేమంటే సాధకునిగా మనము అన్ని రకములైన అనుభవములను తీసికొనవలసి ఉంటుంది. కటికి బీదవాడు ; ధనవంతుడు, బైరాగి, భోగి, గుణవంతుడు, గుణహీనుడు – ఇలా రకరకములైన పాత్రలు ధరించవలసి ఉంటుంది. లోకంలో అతి హీనమైన అనుభవము కూడా తీసికొనవలసి రావచ్చు. ఐతే మాస్టర్‌గారు మనకు ఇలాంటి అనుభవము అత్యవసరమైతేనే ఇవ్వటం జరుగుతుంది. మాస్టర్‌గారి రక్షణ మనకెప్పుడూ ఉంటుంది. ఎలాంటి అనుభవము ఎప్పుడు, ఎలా తీసికొనాలో వారి ఇష్టము. కొన్ని కలలలో జరుగవచ్చు. కొన్ని మానసికంగా జరుగవచ్చు. మనము తప్పుడు పనులు యిష్టానుసారముగా చేసి దానిని మాస్టర్ గారికి అంటకట్టకూడదు. కనుక సాధకుని నిరంతర పరిశీలన, ఆత్మావలోకనము, జాగరూకత చాలా అవసరము, పవిత్రమైన నడవడి, పవిత్రమైన ఆలోచనలు పవిత్రమైన హృదయము – సాధకునికి చాలా ముఖ్యము మనకు అనేక కోరికలు కలుగుతుంటయి. అవి తీర్చుకొనుట అనేది రెండు విధాలుగా ఉంటుంది. ఒకటి వానిని అణచివేయటం. రెండవది ఆ కోరికలను అనుభవించి తృప్తి పడటం. కోర్కెలను



C.V.V. (July'10).p65 Shreesai Graphics 2nd Proof 6

అణగతొక్కినపుడు, అవి అదను చూచుకొని తిరిగి అమితమైన శక్తితో విజృంభించును. కనుక ఈ విధానములో కోరికలను తాత్కాలికముగా ఆపటమే కాని, ఆ కోరికలు లేకుండా చేసికొనటం జరుగదు. మన సిద్ధాంతములో, కోరికలు అనుభవించటం ద్వారా అవి నశించిపోయి తిరిగి మొలకెత్తవు. అలా అనుభవంచటం వల్ల ఆ కోరికలు తీరి నశించిపోవును. మళ్లీ దానిని కోరటం అంటూ ఉండదు. ఈ అనుభవించటం భౌతికంగానా, మానసికంగానా అనేది తరువాత ఆలోచిద్దాము. (మాస్టర్ గారికే వదలి వేద్దాము). ఇంకా లోతుకుపోయి ఆలోచిస్తే, ఈ కోరికలు మంచివి కావచ్చు చెడువి కావచ్చు. ప్రాక్టీసు టైములో కావచ్చు నిజజీవితములో కావచ్చు. వీనిని పరిశీలనా దృష్టిలో చూడాలి. ధ్యానములో ఒకని శీలమునకు మచ్చ తెచ్చే ఆలోచన వచ్చిందనుకొందాము. ఈ కోరిక ఎప్పుడు బయలు దేరింది? ఈ కోరిక ప్రేయరుకు ముందు కూడా ఉన్నదా?, ఇప్పుడే వచ్చిందా? చెడు ఆలోచనలను మనఃపూర్వకముగా చేయకూడదు. వాటిని అమలు పెట్టకూడదు. తీవ్రంగా ప్రతిఘటించాలి. ఆ కోరిక నీలో ఇదివరకే నాటుకొని ఉంది, ఇప్పుడు ధ్యానములో బయటపడితే, అప్పుడు మానసికంగా ఆ కోరిక తీర్చుకుంటే, దాని ఫలితము నీవు అనుభవింపక తప్పదు. కనుక సాధకునికి నిత్య పరిశీలన, గమనిక అవసరము. మనము అనేక జన్మల కర్మలను అనుభవించవలసి ఉంటుంది. వ్యభిచరించటం అనేది వాని కర్మానుభవములో ఉన్నదను

కొందాము. ధ్యాన సమయములో అది బయటపడితే, ఆ ఆలోచనల వలన వానికి తృప్తి కలిగితే, ఆ అనుభవము పూర్తి ఐనట్లే. అలాకాక ప్రేయర్‌లో, ఆలోచన వచ్చింది కనుక, దానిని అమలు జరిపినట్లు అయితే, అది వాని పతనానికి దారితీస్తుంది. అందుచే ప్రేయర్‌లో వచ్చే ఆలోచనలను ఆపవద్దని చెప్పింది. మనసును దాని యిష్టానుసారముగా పోనీయమన్నది అందుకే. వానిని పరిశీలించుకో (observe) నోట్ చేసుకో అంతవరకే. దానిని అతడు అనుభవించి తీరవలసి ఉంటే కలల రూపములో అలాంటి అనుభవములు రావచ్చు. ప్రాక్టికల్‌గా అనుభవించి తీరాల్సి ఉంటే అలాగే జరుగుతుంది. దాని దుష్ఫలితాలు అనుభవింపక తప్పదు. అయినా కూడా ఆ తరువాత వాని సాధక జీవితము సాఫీగా సాగిపోతుంది.

ఒక సాధకుడు నిర్మలమైన మనసు నిష్కలంకమైన హృదయము కలవాడైనను, చెడు అనుభవములు తీసికొనవలెను కనుక చెడ్డవారితో ఇష్టమున్నా లేకపోయినా మెలగవలసిన పరిస్థితులు మాస్టర్‌గారు కల్పిస్తారు. అయినా వాటివల్ల ప్రభావితుడు కాకుండా చూస్తాడు. అన్నిరకాల అనుభవాల వల్ల, జీవితము యొక్క పూర్ణ స్వరూపము సాధకునికి బాగా అవగతమవుతుంది. నిజమైన ప్రేమకు (విశుద్ధ ప్రేమకు) లక్షణ మేమంటే, తనకున్నదానిని, ప్రతిఫలం ఆశించకుండా ఇతరులకు పంచి ఇవ్వటం. 'ప్యూర్ లవ్' ఆచరణలో త్యాగనిరతి కూడా యిమిడి ఉంటుంది. ఇతరులను సుఖపెట్టటము కోసము,



C.V.V. (July'10).p65 Shreesai Graphics 2nd Proof 7

ఇతరుల సంతోషము కోసం, తాను ఎంత బాధనయినా సంతోషంగా అనుభవించటానికి సిద్ధముగా ఉండటమే దీని లక్షణము. సాధకుడు ఒక్కొక్క మెట్టు ఎక్కుచున్న కొలది, ప్రేమ, కరుణ అనేవి విస్తరించి తుదకు విశ్వప్రేమగా (universal love) రూపుదిద్దుకుంటుంది. మాకు (మీడియములకు) మాస్టర్ సీ.వీ.వీ. అనేది ప్రాక్టీసు నామము. కాని మీకు అనగా సత్యయోగ సాధక మండలి సాధకులకు 'మాస్టర్ యం.యన్. సివివి నమస్కారమ్' అనేది ప్రాక్టీస్ నామము. (నెం.1 ప్రాక్టీస్).

(సశేషము)

## ఈక్వినాక్స్

(గత సంచిక తరువాయి భాగము)

**అనుబంధము**

T.S. రామానుజం గారి న్యూస్‌లెటర్స్ నుండి సంగ్రహింపబడిన లేఖాంశములు (Extract).

1) 'ఈక్వినాక్సు' (ఈక్వేటర్ ఈక్వల్) - ఒలిడియర్ కోర్సులోని పైన ఇవ్వబడిన రెండు పదముల ద్వారా సూచింపబడినది. (న్యూస్‌లెటర్ - 3 - పేజి - 1)

2) మన యోగ లక్ష్యమైన ఒలిడియర్ - ఆక్సిడియర్ స్థితుల మధ్యగల పరిణామములను పొందుటకు సెవెన్ ఈక్వినాక్సు ప్రోగ్రామ్‌లో పాల్గొనుట ఆవశ్యకము. ఒక్కొక్క ఈక్వినాక్సు మన శరీరములోని ఒక్కొక్క ప్లేన్ డెవలప్‌మెంట్‌కు సంబంధించి

యున్నది. ప్రస్తుతానికి ఏడు ఈక్వినాక్సులకు (ముఖ్యముగా 6, 7 ఈక్వినాక్సులకు) మన యోగములో మూల సూత్రమైన 1-2-1 (వన్ టూ వన్) ప్రిన్సిపుల్‌కు మధ్యగల సన్నిహిత సంబంధమును గురించి వివరించలేకున్నాను. ఐనను మొదటి ఐదు ఈక్వినాక్సులకు మన శరీరములోని ఫిజికల్, యా-స్ట్రల్, మెంటల్, బుద్ధిక్, నిర్వాణిక్ మధ్యగల సంబంధమును గురించి పోలికలను గురించి, కొంతవరకు తెలియచేయుచున్నాను. మన శరీరములోని పంచభూతములకు (పృథివి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశము) మొదటి ఐదు ఈక్వినాక్సులకు గల అనుబంధము పూర్తిగా తెలియరాకున్నది. రూఢిగా, అన్ని వివరములు తెలుపలేకున్నను, 5 ఈక్వినాక్సులకు, పంచభూతములకు అవినాభావ సంబంధమున్నదని నాలో ఏదో నొక్కి వక్కాణించుచున్నది. (అంతరాత్మ). 7 ఈక్వినాక్సులు పూర్తియగునప్పటికి, మనలోని పంచభూతములు మన వశమయి, మెర్రిలైఫ్‌ను గ్రహించుటకు తగిన విధముగా మన శరీరము తయారుగునని మాస్టర్ యన్.ఆర్.బి.వి.గారు చెప్పిరి. కుంభకోణము 7 ఈక్వినాక్సు కార్యక్రమము ఇలా జరిగింది. 1) మార్చి 21, 1943, 2) సెప్టెంబర్ 23, 1943, 3) మార్చి 21, 1944, 4) సెప్టెంబర్ 23, 1944, 5) మార్చి 21, 1945, 6) సెప్టెంబరు 23, 1945, 7) మార్చి 21, 1946. సెవెన్ ఈక్వినాక్సుల ప్రాక్టీసు వలన మనము మనలో దేనిని దర్శించాలని యోగసాధన చేయుచున్నామో (ఆత్మ దర్శనము /



C.V.V. (July'10).p65 Shreesai Graphics 2nd Proof 8

ఆత్మ సాక్షాత్కారము / ఆత్మానందానుభూతి) దానిని సాధించకలము. అనగా మాస్టర్‌గారి రూపమును మనలో నింపుకొని నిత్యము దర్శించకలము. అప్పుడు ఐహిక వాంఛలకు మనలో ఏమాత్రము తావుండదు.

న్యూస్ లె. 4 పేజి - 1 తేది.1-7-44

3) బాగుగా గమనించకలిగితే మార్చి 21, 1943 (మొదటి ఈక్వినాక్సు)కు పూర్వము మన శరీరములో జరిగిన వర్కింగ్‌కు, ఈ ఈక్వినాక్సు తరువాత జరుగుచున్న వర్కింగ్‌కు చాలా మార్పు తెలియకలదు. నా దృష్టిలో ఈ 7 ఈక్వినాక్సు కార్యక్రమము ఎంతో ముఖ్యమైనది. దీనివలన మాస్టర్‌గారు వివరించిన వన్, టు, వన్ ప్రిన్సిపుల్ పూర్తిగా వర్కవుట్ అవుతుంది. కనుకనే, ఇది మనలను మెర్రిలైఫ్ యాక్టివిటి చేర్చు విధానమని నేను అనేక కారణముల వలన ఈ కార్యక్రమమును ఎన్నుకొన్నాను. (This I have chosen to can merry life for a variety of reasons).

(న్యూ.లె.నెం.7-పేజి 3- తేది. 1-12-1944)

4) 5వ ఈక్వినాక్సు (21-3-1945) :

యోగ మిత్రులందరూ మార్చి 20వ తేదీ ఉదయం ప్రార్థనలో పాల్గొనుటకు అనుకూలంగా రావాలి. 22 సాయంత్రం వరకు ప్రార్థనలుంటాయి. మానవ శరీరము పంచభూతాత్మకమైనది. ఈ ఈక్వినాక్సు ప్రేయర్ల వలన మనలోని పంచభూతములు, విడివిడిగా నుండక, అన్నియు విడరాని అనుబంధముతో (In

inseperable coordination) భౌతిక శరీరములో స్థిరపడును. అలా జరగటానికి ముందు, ఈ పంచభూతములు పూర్తిగా మన వశము కావాలి (under perfect control). ఈ మహత్కార్యము 5వ ఈక్వినాక్సు ప్రార్ధనల వలన సాధించబడును.

(న్యూ.లె.8–పేజి 2–ది.18–1–45)

5) ఆరవ ఈక్వినాక్సు సమావేశము 1945 సెప్టెంబరు 22 నుండి 24వ తారీకు వరకు కుంభకోణము యోగ స్కూలులో జరిగెను. దాదాపు 75 మంది మీడియములు ఈ ప్రార్ధనలలో పాల్గొనిరి.

6) (1) మొదట ఒలిడియర్ కోర్సులోని 9 నామములు ప్రాక్టీస్ చేసిరి. తిరిగి సూచించే వరకు ఒలిడియరు 3వ ప్రార్ధన చేస్తూ ఉండవలసినదని మీడియములకు సూచించబడెను.

(2) ఒలిడియర్ 4వ ప్రార్ధన కళ్లు తెరచి ఉండి మీడియములు ప్రాక్టీసు చేసిరి. సామాన్యముగా ప్రాక్టీస్ టైములో మన ముందు మాస్టర్‌గారు నిలచినట్లు అనుభూతి కలిగిన ఎడల, మన కళ్లు అప్రయత్నముగా తెరచికొని ఎదురుగా మాస్టర్‌గారు స్థూలముగా నిలిచియున్నట్లు దర్శనము జరుగును. ఎవరికైనా ఇట్టిఅనుభూతి కలిగితే ప్రబల తార్కాణము.

న్యూ.లె. నెం.11 – పేజి 3 – ది.1–12–45

7) 'ఈక్వినాక్సు' రోజు ఎంతో ముఖ్యమైనది. ఆ రోజు పగలు, రాత్రి సమముగా నుండును. పగలు, వెలుతురు (జ్ఞానము) రాత్రి చీకటి (అజ్ఞానము)నకు సంకేతాలు. యోగ పరంగా ఆ



C.V.V. (July'10).p65 Shreesai Graphics 2nd Proof 9

రోజు సత్యము – మాయ (Truth and tric) ; ఆత్మ తత్వము (spirit) మరియు పదార్ధము (matter) అనే ద్వంద్వములు సమానముగా నున్న స్థితి (perfect balanced state).

న్యూ.లె.నెం.1 – 5వ పేజి – ది.1–12–45

8) ప్రతి ఈక్వినాక్సు, మనము బ్రహ్మత్వమును చేరుటకు కావలసిన అర్హత పొందటానికి, మన శరీరములో దాటవలసిన ఒక్కొక్క లెవెల్‌ను సూచించును. ఈవిధంగా ఏడు ఈక్వినాక్సులలో ఏడు లెవెల్స్ దాటిన తరువాత ఏడవ, ఎనిమిదవ ఈక్వినాక్సుల మధ్యగల సమయములో మనకు కలుగబోవు దివ్యానుభూతి కొరకు ప్రతీక్షించవలెను. (న్యూ.లె.నెం.11 – 6వ పేజి – 1–12–45)

9) మాస్టరు యన్.ఆర్.బి.వి.గారు విశ్వములోను మానవులలోను హాఫ్ కప్ (Half Cup) వర్కు పూర్తియైనదని, మిగిలిన హాఫ్ కప్ వర్కు 7 ఈక్వినాక్సులు పూర్తియగు నాటికి పూర్తియగునని తెలిపిరి.

న్యూ.లె.నెం.11 – 7వ పేజి

10) సెవెన్ ఈక్వినాక్సు కార్యక్రమము వలన, మాస్టర్ గారి ఈథరిక్ దివ్య శరీరము భూమిపై త్వరలో ఘనీభవించి స్థిరపడటం త్వరగా జరుగును. (Pitorial condensation of Master).

న్యూ.లె.నెం.11 – 7వ పేజి – ది.1–12–45

11) యోగము నందు మాస్టర్ గారి యందు సంపూర్ణ

విశ్వాసము నేర్పరచుకొనిన ఎడల, మనము మరియొకసారి మాస్టర్ గారిని మన చర్మచక్షువులతో దర్శించగలము. అట్టి విశ్వాసమును మీలో కలిగించి పెంపొందించుట కొరకే, నేను న్యూస్ లెటర్స్ ద్వారా మీరందరు 7 ఈక్వినాక్సు ప్రార్థనా కార్యక్రమములో తప్పక పాల్గొనవలసినదిగా మళ్లీ మళ్ళీ నివేదించుచున్నాను.

(న్యూ.లె.-11 - పేజి 8 - ది.1-12-45)

12) మాస్టర్ గారు మీడియములు వేరువేరు కాదు. ఇరువురు సమానులే. మీడియములలోనున్నది మాస్టర్ గారే. మీడియము అవసరమైనపుడెల్లా తనలోని మాస్టర్‌గారిని (అంతరాత్మను) సంప్రదిస్తుంటాడు కనుక, ఈ ప్రక్రియ వలన కడకు సత్యమును (పరబ్రహ్మమును) గుర్తెరుంగ కలదు (Realisation of absolute truth) అనగా సి.వి.వి. ప్రిన్సిపుల్ వానికి అనుభూత మగును. ఈ ఈక్వినాక్సు కార్యక్రమము యొక్క ముఖ్య ఉద్దేశ్యము, మనలను మనము ఉత్సాహపరచుకొని తానే పరబ్రహ్మమను ఉన్నత స్థితినందుకొనుటయే! అదే అత్యున్నతమైన స్థితి. దానికి మించిన స్థితి మరేమి లేదు. ఎందువలననగా, ఆ స్థితిలో మనమే పరబ్రహ్మము. ఆ పరబ్రహ్మమే మనము. ఇరువురు ఒకటే.

(న్యూ.లె.నెం. 11 - పేజి 10 - ది.1-12-45)

13) జ్యోతి ఈక్వినాక్సు (7వ ఈక్వినాక్సు) ప్రారంభమైన ఒక ఒకటిన్నర మాసములలో మీడియములందరికి బోన్స్



C.V.V. (July'10).p65 Shreesai Graphics 2nd Proof 10

బోరింగు వర్కు (ఎముకలు తొలచబడుట) అనుభూతమగునని శ్రీ యన్.ఆర్.బి.వి.గారు తెలిపిరి. ఈ నూతన వర్కింగ్ జరుగునపుడు కొన్ని శారీరక బాధలు తప్పవు. అవి భరింపరానివిగా మాత్రము ఉండవు.

న్యూ.లె.నెం.12 - 4వ పేజి - ది.15-5-45

14) బ్రీదింగ్స్ 84 ఉన్నవని, వానిలో 74 మాత్రమే విశ్వములోనికి ప్రవేశపెట్టబడినవని. వీనిలో 10 బ్రీదింగ్స్ నిర్విరామముగా ఆవిరైపోవుచున్నవని మాస్టర్‌గారు తెలిపిరి. మన యోగ ప్రాక్టీస్ వలన ఈ ఆవిరైపోవు విధానము ఆపివేయ బడినదని, ఇంతేకాక, మాస్టర్‌గారి కరుణ వలన 21-3-1946 తేదీన (7వ ఈక్వినాక్సుడే) 10 న్యూ బ్రీతింగ్ ప్రిన్సిపుల్స్ పనిచేయటం ప్రారంభించినవని వారు సెలవిచ్చిరి.

(న్యూ.లె.నెం.12, 4వ పేజి, ది.15-5-46)

15) పైన చెప్పబడిన విషయములను బట్టి జ్యోతి ఈక్వినాక్సు నాటినుండి పనిచేయటం ప్రారంభించిన న్యూ బ్రీదింగ్ ప్రిన్సిపుల్స్ వలన ఈక్రింది ఫలితములను మనము గమనించవచ్చును. చక్కగా మెరుగుపడిన ఆరోగ్య పరిస్థితి, ప్రాణము (జీవితము) పొడిగింపబడుట, ఉన్నత స్థితిని పొందుటకుపకరించు జ్ఞానాభి వృద్ధి. మరియొక విశేషము మీరు గమనించియే ఉంటారు. 6వ ఈక్వినాక్సు (1945 సెప్టెంబర్ 23) నుండి, ఒక విశిష్ట యోగ యాక్టివిటి పని చేయటం మొదలైంది. దీనివలన మనము క్రమక్రమముగా గ్రహముల ప్రభావము నుండి విముక్తి

పొందుచున్నాము. 8వ ఈక్వినాక్సు నాటికి, మనము 7వ ఈక్వినాక్సు ప్రభావము యొక్క పూర్తి ఫలితములను, అనగా మాస్టర్‌గారు వాగ్దానము చేసిన శాశ్వతత్వమునకు సంబంధించిన శక్తులను పొందగలమని మనము విశ్వసింపవచ్చును.

(న్యూ.లె.నెం.12 – పేజి 6, ది.15-5-46)

(ఇంకా వుంది)

## MAJOR TRIPLE AND MINOR TRIPLE

భృక్తరహిత తారక రాజయోగమును గురించి స్థూలముగా తెలుసుకొనవలెనన్న మేజర్ ట్రిపుల్, మైనర్ ట్రిపుల్‌ల గురించి తెలుసుకొనవలెను. ఈ రెండింటికి మూలము కుండలిని. కుండలినీకి రెండు రకముల క్రియా విధానములు ఉన్నవి.

1) బాహ్యములో పనిచేయుట

2) అంతరములో పనిచేయుట అనగా

కుండలినిలోని తనది కాని ద్రవ్యరాశిని బయటకు నెట్టివేయుచూ అంతరముగా తన కేంద్ర స్థితి అయిన షైన్‌ను చేరుట.

ఈ రెండు పనుల నిమిత్తము కుండలిని కాశ్మిక్ లెవల్ పని చేయవలసి వచ్చినది. కుండలినిలో హాఫ్ కప్ ప్రిన్సిపుల్‌గా షైన్ పాన్ ఉన్నది. ఈ షైన్ పాన్, షైన్ యొక్క అత్యంత అట్టడుగు స్థితి. దీనిని డీప్ లెవెల్ అంటారు. కాశ్మిక్ లెవెల్‌లో వరల్డ్ పిట్యుటరి ద్వారా క్రమ వికాశము కొరకు హాఫ్ కప్, కుండలినీ అనే ఆవరణ ద్వారా అనుభవమును పొందుచున్నది. ఈ షైన్



C.V.V. (July'10).p65 Shreesai Graphics 2nd Proof 11

పాన్‌కు అంతరముగా 12 స్పెసిఫిక్స్ దాని అంతరముగా 'షైన్' ఉన్నవి. పరబ్రహ్మం తన సంకల్పము ప్రకారము, ఈ షైన్ అయిన ప్యూర్ స్పెసిఫిక్‌కు ఇటర్నల్ లెవెల్‌లో మోషన్‌ను కల్పించి దానిని శాశ్వతత్వమును ఇవ్వవలయును. దానిని నిర్మలము చేయు క్రమములో కుండలినీ ఏర్పడినది.

కుండలిని అనగా ఒక ప్రకాశవంతమైన కంతి కిరణ ఆవరణ. లోపల ఏమి వున్నది? ఆవరణ బయట ఏమి ఉన్నది?

ఆవరణ లోపల స్పెసిఫిక్ యొక్క అతి తక్కువ ప్రమాణపు అంశ 'అధారిటి'గా వున్నది. కుండలినికి బాహ్యమున అన్ని స్పెసిఫిక్‌లు విడుదల చేసిన ప్రకృతి ఆవరణ ఉన్నది. ఈ ప్రకృతి ఆవరణ తన నుండి ఏమాత్రము పురుష తత్వమును ఉద్భవింప చేయలేని energy forms అయిన sroth, srowth, vaise ల ప్రమాణములలో ఎనర్జీ ఫార్మ్‌గా ఉన్నది.

కుండలిని లోపలగల స్పెసిఫిక్ యొక్క ఉచ్ఛ్వాశ, నిశ్వాసల వలన, స్పెసిఫిక్ యొక్క తనచుట్టూ తాను తిరుగు round about on మోషన్ వలన బహిర్ ఆవరణలోని తన స్వకీయ ద్రవ్యరాశిని లోపలకు పీల్చుకొను విధానములో దానికి బాహ్యమున పరిణామ క్రమములో మూడు పొరలు ఏర్పడినవి.

ఈ కుండలిని పరిణామ క్రమములో కాస్మిక్ ఆవరణలో, తను మూడు పొరలను పొందిన విధానము.

Master's notes volume 1 page - 103 ప్రకారము

కుండలిని 1st coating : half cup base bottom is mineral.

కుండలిని 2nd coating : first bottom continuation no center but quarter working.

Raising circumference vertically. This is vegetable కుండలిని 3rd coating : To lower half cup another inverted half cup formation. In this no center and quarters working. By slanting lead upper half cup forms pituitary formation by three covers.

ఈ పిట్యుటరి వల్ల మూడు కోటింగులు గల కుండలినికి మాన్ ఫార్మ్ కవర్‌ను ఏర్పరచుట జరిగినది.

ఈ విధముగా కుండలిని గ్రహముల నుండి వచ్చు ప్రాణ ధారను ఉపయోగించుకొనుచు బాహ్య ఆవరణలను ఏర్పరచు కొనుచు బాహ్యముగా క్రమాభివృద్ధి చెందుచూ, అశాశ్వత రూప నిర్మాణములో నిమగ్నమైనది. కానీ అసలైన తన అంతర్ వృద్ధితో శాశ్వత రూప నిర్మాణము జరుగుట లేదు.

కుండలిని యొక్క క్రమ అభివృద్ధి బాహ్యమున, అంతరమున సృష్టి మొదలు నుండి జరుగుచునే ఉన్నది. బాహ్యరూప నిర్మాణము అతిస్థూల లెవెల్ నుండి క్రమముగా ఘనీభవించుచూ జరిగినది. ఈ ఘనీభవ క్రమము కుండలిని మీద మూడు కోటింగులను ఏర్పరచి నాలుగవ కోటింగ్‌గా మానరూపమును ఇవ్వగల కోటింగ్‌ను ఏర్పరచుకొనుచున్నది. ప్రస్తుత మానవ రూపము ఇచ్చు కోటింగు ఘనీభవ స్థితులలో అతి సూక్ష్మ స్థితి.



C.V.V. (July'10).p65 Shreesai Graphics 2nd Proof 12




**Major Triple :** కాస్మిక్ ఫీల్డ్‌లో 7 లెవెల్స్ మహాపర నిర్వాణ నుండి స్థూలము వరకు కలవు. అదే విధముగా ప్రతి లెవెల్ ఏడు విభాగములుగా మరల విభజింపబడినది. వీటిని శాఖలు ఉపశాఖలుగా మనము పరిగణించాలి. ఈ శాఖ ఉపశాఖల మొత్తమును కలిపి మనము కాస్మాస్ అంటాము. ఈ కాస్మాస్‌లో స్పెసిఫిక్ అంతరముగా గల కుండలిని దశలవారీగా మలచ బడుచున్నది. ఈ కుండలిని స్థూల ఆవరణలోని అంతర్ దశలలోని కడగట్టు దశ అయిన స్థూలములో మొదటగా మలచబడి ఆ తరువాత సూక్ష్మములో, ఆ తరువాత మానసికములో క్రమముగా స్థూలశాఖలోని మహాపరనిర్వాణ శాఖ వరకు మలచబడిన తరువాత అది తన అస్తిత్వమును శాఖలలో సూక్ష్మ శాఖకు ఉన్నతీకరింపబడును. మరల అది తన ఉన్నతిని సూక్ష్మ శాఖలోని స్థూల ఉపశాఖ నుండి మొదలు పెట్టబడును. కాస్మిక్ లెవెల్స్‌లో M.P.N. శాఖలో సూర్య పరమాత్మ స్థితి ఉండగా, సూర్య పరమాత్మ యొక్క స్థూలము మనము చూచుచున్న సూర్యస్థితి. మనము చూచుచున్న సూర్య

కుటుంబము ఉపశాఖలలో పైనుండి నాలుగవది అయిన బుద్ధిక్ లెవెల్ ఉన్నది. అనగా ఈ సూర్య కుటుంబములోని బుద్ధిక్ శాఖలోని బుద్ధిక్ ఉపశాఖలో ప్రతి కుండలినీని మలచుచున్నది.




కుండలిని యొక్క ప్రతి కోటింగు ఏడు ఉపశాఖలలో మలచబడిన తరువాత దానిపైనగల శాఖకు ఉన్నతీకరించబడును. ఆ విధముగా ఖనిజ, వృక్ష, జంతు స్థితులలో మలచుట జరిగి ఈ మూడు కోటింగులతో కాస్మిక్ లెవెల్స్‌లో బుద్ధిక్ శాఖలో అడుగుభాగమున ఉన్నది. తన నుండి ఒక కిరణమును నాలుగవ కోటింగు అనుభవము కొరకు భూమి మీదకు పంపినది. ఈ విధముగా నాలుగవ కోటింగు కొరకు కిరణమును పంపిన మూడు కోటింగులతో ఉన్న కుండలినీని major triple అంటారు.

Minor Triple : మేజర్ ట్రిపుల్ నుండి వచ్చి భూమిపై నాలుగవ కోటింగ్ కొరకు పిరియాడికల్‌గా జన్మ పరంపరను పొందుచున్న కిరణ ఆవరణ కుండలినిని minor triple అంటారు. ఈ మైనర్ ట్రిపుల్ పరిణామ క్రమముగా ప్రస్తుతము భూమి యొక్క ఆవరణలో నాలుగవ శాఖ అయిన బుద్ధిక్



C.V.V. (July'10).p65 Shreesai Graphics 2nd Proof 13

లెవెల్‌లోని నాలుగవ ఉపశాఖలో అనుభవమును పొందుచున్నది. ఇది ఈ పరిణామ క్రమములో మహాపరనిర్వాణను చేరిన నాలుగవ కోటింగు పూర్తి అగును.

కుండలిని లోపలగల ఫైన్‌పాన్‌గా నున్న హాఫ్ కప్‌ను ఫుల్ కప్‌గా చేసుకొని ఫైన్ లెవెల్‌కు ఎదుగుటను 'ట్రూత్ మోషన్' అంటారు. కుండలిని బాహ్యమున పొరలను (దేహములను) ఏర్పరచుకొని కాస్మిక్ ఫీల్డ్‌లో కదలికలను పొందుటను 'ట్రిక్ మోషన్' అంటారు. బాహ్య పొరల వలన కుండలిని క్రమముగా మినరల్, వెజిటబుల్, యానిమల్, హ్యూమన్ రూపములు పొంది బాహ్య ఆవరణలో పంచభూతాత్మక దేహముతో కదలికలను పొందుచున్నది. దీనిని 'ట్రిక్ మోషన్' అంటారు.

ప్యూర్ స్పెసిఫిక్ దానిచుట్టూ గల 12 స్పెసిఫిక్స్ యొక్క ఆవరణ వలన ఇటర్నల్ సిటిలో కదలికలను పొందలేకున్నది. 12 స్పెసిఫిక్ ఆవరణను తన కేంద్రములో మిళితము చేయు పనిని ప్రోత్సహించుట కొరకు కుండలినిలోని ఫైన్ పాన్‌కు అన్ లిమిటెడ్ ప్రాణాను మన యోగములోని new direct line activity ద్వారాకు అనుసంధానము చేయుట జరిగినది. దీని వలన కుండలిని అంతరముగా ఉన్న ఫైన్ పాన్ క్రమముగా తన అంతరాంతరములలో క్రమాభివృద్ధి జరుగును. అందువలన మైనర్ ట్రిపుల్ హయ్యర్ లెవెల్స్‌కు పురోగతి చెందును. ఈ పురోగమనములో మైనర్ ట్రిపుల్ మేజర్ ట్రిపుల్‌ను చేరి మూడు కోటింగులతో అనుసంధానము చెంది కాస్మిక్ లెవెల్‌లోని బుద్ధిక్

ప్లేన్‌ను దాటి 'హితూ నుండి పై లెవెల్స్‌కు ప్రయాణించును. ఈ క్రమములో మహాపర నిర్మాణను చేరుట ఆ తరువాత inner lotus ను ఆ తరువాత craped form ను తొలచుచూ స్పెసిఫిక్ లెవెల్స్ ద్వారా authentic specific ను చేరును. ఈ క్రమములో కుండలినికి గల నాలుగు పొరలు పాము కుబుసము వదిలినట్లుగా కుండలిని సూక్ష్మాతి సూక్ష్మ దశలను చేరుచూ పొరలను వదలుచూ ఎలాంటి పొరలు లేని కుండలిని ఆవరణగా మాత్రము మిగులును.

ఆ విధముగా కుండలిని తనకు బాహ్యమున ఏర్పరచుకొనిన అన్ని కోటింగులను వదిలించుకొనుచూ, తన లోపల జరుగు డెవలప్‌మెంట్ ద్వారా స్పెసిఫిక్ లెవెల్స్‌ను క్రమముగా హయ్యర్ లెవెల్స్‌లో కలుపును. షైన్ లెవెల్‌లోని unlimited prana క్రమముగా క్రిందకు దిగుట వలన ప్రతి ట్రిక్ లేషన్ లెవల్‌ను ట్రూత్ మోషన్ ద్వారా total etheric body లోగల ether ను absorb చేసి evaporate చేసి తను pure specific స్థితికి చేరును. దీనివలన దానిలో motion మొదలు అగును. ఇది పూర్తిగా new direct line అనుసంధానము వలన మాత్రమే జరుగును.

పై విషయములు తెలుసుకొన్నందువలన మనకు వాటి జ్ఞానము మాత్రము వచ్చినది. ఒక విషయము తెలుసుకొనుట



C.V.V. (July'10).p65 Shreesai Graphics 2nd Proof 14

జ్ఞానము. ఆ జ్ఞానమును అనుభవ పూర్వకముగా తెలుసుకొనుట విజ్ఞానము. అనగా జ్ఞానము వలన తెలిసిన process జరుగుట ద్వారా అవగాహన పొందుట విజ్ఞానము. పరవాన్నము ఎలా చేయాలో తెలుసుకొనుట జ్ఞానము. పరవాన్నమును జ్ఞానములో తెలిసిన విధముగా చేసుకొని రుచిని అనుభవించుట విజ్ఞానము.

ఇప్పటివరకు కుండలిని తన యొక్క బాహ్య ఆవరణ ద్వారా మలచబడుచున్నది. కానీ మన యోగములోని ప్రత్యేకత ఏమనగా ఈ యోగములో సాధకుని ప్రమేయమునకు సంబంధము లేకుండా మాస్టరు గారి వ్యూ సాధకుని కుండలినిలో ప్రవేశపెట్టుట వలన తన పని అయిన మౌల్డింగ్‌లను సిస్టంకు తగిన విధముగా అది చేసుకొని పోవును. అందువలన మన యోగములో జ్ఞాన విజ్ఞానములకు ఎలాంటి విశిష్టత లేదని గమనించవలెను. కానీ మాస్టరుగారు మనలోపల ఉండి ఈ యోగమును మనతో చేయించుచున్నారు అను అవగాహన ఎల్లవేళల ఉండవలెను. కానీ జ్ఞాన, విజ్ఞానముల వలన నేను నిజముగా విజయారోహణ క్రమములో ఉన్నాను అనే తృప్తి కలుగుతుంది.

మన New Direct Line లో అనంత ప్రాణా అను సంధానము జరిగి పైన పేర్కొన్న క్రియా విధానము అంతరముగా జరుగునప్పుడు బాహ్యములో జరుగు అనుభవములను శ్రీ నాగలింగం శివకుమార్ గారు వారి వ్యాసములో వివరించిరి.

# మేజరు ట్రిపులు - మైనరు ట్రిపులు

సాధకులు మైనరు ట్రిపులు – మేజరు ట్రిపులు ఆలోచనలు – సందేహములు గురించి సాధకులు గ్రహించవలెను.

మైనరు ట్రిపులు అనగా మెంటల్, యాస్ట్రలు, మూలాధార సెంటర్సు సంబంధమైన రెక్టిఫికేషను, వర్కింగు, మైనరు ట్రిపులు వర్కింగు పూర్తి అయితే, శరీరము యోగా 'డిసెంటు' వర్కింగు రిసీవు చేయుటకు అర్హత పొందును. వర్కింగు వలన శ్రమ, శారీరకముగా వుండదు. లేనిచో ఎన్నో కదలికలు శ్రమ వర్కింగులో జరుగుట కలుగును.

ఇది ప్రశాంతపఱచి వర్కింగు జరుగుటకే ఈ మైనరు ట్రిపులు ప్రిపరేటరీ కోర్సులు, ఎం.ఎన్. పిడుగురాళ్ళలో బసవశేషగిరి సెంటర్సు, బాధ్యత వహించి పూర్తిజేసిరి. ప్రస్తుతము ఎవరూ ఆ కోర్సులు చేయనవసరము లేదు. ఆ మైనరు ట్రిపులు వర్కింగు ప్రశాంతముగా "డివైను ఏక్టివిటి ఫ్లో"లో పొందుపరచబడినవి. వర్కింగు ప్రశాంతముగా మైనరు ట్రిపులు వర్కింగు సునాయాసముగా సాధకులు అనుభవించి పూర్తి జేసుకున్నారు.

సాధకునిలో లోయరు ట్రిపులు పూర్తి అయితే సాధకునిలో మానసిక, ఏస్ట్రల్, ప్రెజరు ఉండదు. అనగా కార్మిక ప్లేను వత్తిడిలు వుండవు. అన్నీ సూచనప్రాయముగా టచ్ అయి వీగిపోతాయి. సాధకుడు ప్రశాంతముగా వుండి, సాధనలోనే ఎక్కువ, కాన్‌సెన్‌ట్రేట్ చేయును. శారీరక ఎటాచ్‌మెంట్‌కి దూరం కాగలదు. అంతా మాస్టరు మీద బారం వేసి జీవితము సాగిస్తారు.



C.V.V. (July'10).p65 Shreesai Graphics 2nd Proof 15

ఈ క్రమంలో లోయరు ట్రిపులు వర్కింగు పూర్తి అయితే మధ్యలో కాలవ్యవధి లేకుండా మేజరు ట్రిపులు వర్కింగులో ప్రవేశించును. ఈ వర్కింగు చాలా ప్రశాంతమైన విధముగా సాగును. ముఖ్యముగా సహస్రారములో ప్రారంభమై, క్రమముగా హితు, విశుద్ధి స్థానములలో రెక్టిఫికేషను జరుగుట ప్రారంభమగును.

సహస్రార నెట్‌వర్క్ రెక్టిఫికేషను చాలా ప్రశాంతముగా, ఎంతో డీప్‌గా వర్కింగగుట చాలా క్రమముగా జరుగును. అనగా సహస్రారము నెటు వర్కులో "సుషుమ్న ఫార్మేషను" కావలసి యున్నది.

అన్ని సెంటర్సు సుషుమ్న ఫారమేషను నెట్‌వర్క్ పూర్తి అయి "ప్రిపేరు" అయిన, అనుసంధాన కార్యక్రమము విశుద్ధి, తదుపరి బుద్ధిక్, మూలాధార వరకు సుషుమ్న ఫార్మేషను నెట్‌వర్క్ పూర్తి అయేవరకు వర్కింగు జరుగును.

ఇది చాలా విశేషమైన కార్యక్రమము. ఇది ప్రధానమైన డివైను బాడీ అంశము. ఇదే ఆరిజను అంశము. మన యోగము ఈ అంశమునే డివైను బాడీ రూపముగా నిర్మాణము జరుగుతున్నది. ఈ ప్రధాన అంశముతో "అగ్నిచక్రము" అనుసంధానం కాగలదు. ఇది చాలా బృహత్తరమైన కార్యక్రమము.

అనగా ఆగ్నచక్ర రెక్టిఫికేషను పూర్తి అయితే, ఆగ్నచక్రముతో సహస్రారము, హితు, విశుద్ధి సుషుమ్న ఫార్మేషను, అనుసంధానము జరుగును.

ఇది డివైనుబాడీ ప్రిపరేషను వర్కులో ప్రధానమైన అంశము. ఆగ్న గైడెన్సులో మాత్రమే విహరించగల "విహంగము".

ఈ అంశము మేజరు ట్రిపులు వర్కింగులో జరుగు రెక్టిఫికేషను వర్కింగు.

ఈ వర్కింగు పూర్తి అయితే సాధకునిలో ఎన్నో దివ్యలోకముల అనుభవములు గ్రహించగలడు.

సాధకుని పురోభివృద్ధిలో దివ్యలోక వాసులతో అనుబంధమై, "దివ్యవాణి" మొదలగు "ఆరు కంట్రాక్ట్సు" పర్‌ఫెక్షనులో ఎన్నో విషయాలు గ్రహించగలడు.

సాధనలోనే నిమగ్నుడు కాగలడు. సాధకునికి దివ్యభూమి కల నుండి "కార్మిక్ ఇన్‌ఫ్లూయన్స్" ఉండదు. అతని ప్రమేయము లోనే వుండి ఇన్‌వాల్వ్ కాకుండా వీగిపోతుంది.

సాధకుడు డివైను బాడీ రూపా ఫ్యూచరు ఏక్టివిటీని ఆశిస్తూ సాధనలో యిమిడిపోతాడు.

**- నాగలింగం శివకుమార్, తెనాలి.**

**యోగస్కూలు, పిడుగురాళ్ళ**

## యోగ శతాబ్ది స్మారక సాధక సమావేశములు

**(మే 2010)**

మాస్టర్ సి.వి.వి.గారు భృక్తరహిత తారక రాజయోగమును స్థాపించి నూరు సంవత్సరములు పూర్తి ఐనవి. ఈ సందర్భమున యోగ శతాబ్ది స్మారక యోగ సమావేశములు పిడుగురాళ్ల యోగ స్కూలులో, మే 29, 30, 31 తేదీలలో నిర్వహింపబడినవి. ఈ



C.V.V. (July'10).p65 Shreesai Graphics 2nd Proof 16

సంవత్సరము ఎండలు వడగాడుపులు విపరీతంగా ఉండటం వల్ల, ప్రతి కాన్ఫరెన్స్‌లో మాదిరిగా సాయంత్రం 4-00 గం॥ల నుండి 5 గం.ల వరకు ప్రార్ధనలు వీలుకాలేదు. ప్రత్యామ్నాయంగా ఆ మూడు రోజులలో ఉదయం 8.00 గం.ల నుండి 10.00 ల వరకు సాయంత్రం 7.30 నుండి 9.30 వరకు ప్రార్ధనలు జరిగినవి. షుమారు 50 మంది సాధకులు ఈ ప్రార్ధనా సమావేశములలో పాల్గొనినారు. ఈ క్రింది ప్రార్ధనా కార్యక్రమము అనుసరింపబడినది.

29-5-10 : 1) మాస్టర్స్ ఎడ్జస్ట్‌మెంట్ కోర్సు (70 నామములు). 2) కొన్ని స్పెషల్ ప్రేయర్స్ - మైత్రేయ వర్కింగ్, నెర్వస్ ప్రాక్టీసు ; గైడెన్స్ ప్రేయర్ ; మెర్రిజోనా ప్రేయర్. ఆరోగ్య ప్రార్ధనలు 3) ఆ రోజు శనివారము కనుక 13 ప్లానెటరి ఫోర్సెస్ - సాధకులు చేశారు. 4) స్పెషల్ కాల్ - మాస్టర్స్ కోర్సు (18-11-1912).

30-5-2010 : 1) ఒలిడియరు పిట్యూటరి రెగ్యులేషన్స్, 2) పెట్రోలియం అండ్ ఫైర్లీ లేపర్స్ రెగ్యులేషన్, 3) న్యూ మోడల్ పిట్యూటరి ఎడ్జస్ట్‌మెంట్స్, 4) పిట్యూటరి నేమ్స్, 5) మూన్ రెగ్యులేషన్స్ నెం.383 (మెంటల్) ; నెం.384 - యాస్ట్రల్ నెం.385 - ఫిజికల్.

31-5-2010 : 1) Earth moulding principles 2) Invocation and health manner, 3) Special Prayer, 4) New Development Course, 5) Buddhic Practice, 6) M Course 81 No. 1 and 1043, 7) Test Course.

(ఎర్త్ మౌల్డింగ్ ప్రిన్సిపుల్స్, 2) ఇన్వొకేషన్స్, 3) ఆరోగ్య ప్రార్ధనలు 3) స్పెషల్ ప్రేయర్స్, 4) న్యూ డెవలప్‌మెంట్ కోర్సు, 5) బుద్ధిక్ ప్రాక్టీస్, 6) యం కోర్సు నెం.1 మరియు 1043, 7) టెస్ట్ కోర్సు.)

విరామ సమయములలో మన యోగ లక్ష్యము, మాస్టర్ నిర్వహించిన వినూత్న ప్రయోగములు, గడచిన నూరు సంవత్సరములలో యోగవ్యాప్తి, యోగ వర్కింగ్, యోగ వ్యాప్తికి దోహదము చేసిన మహానుభావులు, ఇంకా జరుగవలసిన పని, సాధకులు సత్వర యోగసిద్ధి కొరకు, ఏమి చేయాలి మొదలగు విషయములను గురించి సోదాహరణముగా వివరింపబడినది. 29-5-2010 సాయంత్రము, 8-30 ని.లకు మాస్టర్ గారు భూమికి త్వరలో రావాలనే సంకల్పముతో "మైక్రోబ్ మెర్క్యురి మేన్యుఫేక్చర్డ్" 30వ తారీకున సాయంత్రం 8.30 ని.లకు (మాస్టర్ గారికి 30-5-1910న ఆ సమయమున లింక్ విత్ ఆరిజిన్ ఏర్పడినది. ఆ సంఘటన సందర్భమున పురస్కరించుకొని "ప్లీజ్ లింక్ అజ్ టు ది ఇన్‌ఫ్లక్స్ ఆఫ్ ప్లెంటి ఆఫ్ ప్రాణ..." అనే ప్రేయర్ - సాధకులు చేశారు. తరచుగా సాధకులు ఈ క్రింది ఇన్వొకేషన్స్ (సంకల్పములు) చేయవలసి నదిగా సూచించటమైనది.

1) మాస్టర్ ప్రభూ! తమ దివ్య సంకల్పానుసారము నాతోబాటు నా భార్యను / జీవిత భాగస్వామిని డెవలప్ చేసి, మేమిరువురము కలసి తుదకు పూర్ణత్వము నందునట్లు అనుగ్రహిపుడు.



C.V.V. (July'10).p65 Shreesai Graphics 2nd Proof 17

(Please Master, Let my wife be developed all along with me, so that we two become one whole ultimately under they safe guidance).

2) మాస్టర్ ప్రభూ! తమ దివ్య కరుణామృతము సాధకులందరకు ధారాళముగా అందునట్లు అనుగ్రహింపుడు."

(Please Master, let the distribution go freely to all Sadhakas for their futher development under they safe guidance).

3) మాస్టర్ ప్రభూ! మేము యోగ సాధనా నియమములను చక్కగా పాటించలేకపోయినను, చెడు తలంపులు కలిగియున్నను డైరెక్ట్ అప్‌కేప్ ప్రిన్సిపుల్స్ మా శరీరములలో పైనుండి క్రిందికి వర్క్ చేసి, నశించు స్వభావము గల మా శరీరములలో తగు మార్పులు చేర్పులు చేసి, ప్యూర్ మెర్రిలైఫ్ రూపములుగా డెవలప్ చేసి అనుగ్రహింపుడు.

(Please Master, even we fail to follow the principles of new direct line, and entertain evil thoughts, let the direct up kap principles act in us all from higher to lower planes and centres change the decaying nature of our physical systems and mould us all to become and manifest pure merry life rupams.)

31 తారీకున రాత్రి 9-00 గం.లకు - విశ్వశాంతి కొరకు జరుపబడిన శాంతి ప్రార్ధనతో యోగ శతాబ్ది స్మారక ప్రార్ధనా సమావేశములు ముగిసెను.

సెక్రటరి, యోగమిత్ర మండలి, పిడుగురాళ్ల.

## మాస్టరు సి.వి.వి. యోగ శతాబ్ది ఉత్సవములు
## శివనగరు, వరంగల్లు

మే నెల 26వ తారీకు నుండి 30వ తారీకు వరకు 5 రోజులు మాస్టరు సి.వి.వి. యోగ క్షేత్రము వరంగల్లు నందు, అత్యంత వైభవముగా జరిగినవి. క్షేత్ర నిర్వాహకులు శ్రీ దామరాజు వెంకట హన్మంతరావు గారు ప్రార్థనలు, ప్రసంగములు నిర్వహించినారు. శతాబ్ది ఉత్సవములు 5 రోజులు త్రికాల ప్రార్ధనలతో యధావిధిగా అత్యంత ఆనంద అనుభూతులతో జరిగినవి.

**1వ రోజు, 26-5-2010 (బుధవారం) :**

ఈ రోజుకు మాస్టరు సివివి గారి direct medium అయిన శ్రీ ఎన్.ఆర్.బి.వి. గారి పేరుతో వారి సంస్మరణ దినముగా (ఎన్.ఆర్.బి.వి. డే) జరుపుకొంటిమి. ఉదయం 9-00 గం.లకు జ్యోతిప్రజ్వలన కార్యక్రమంతో శతాబ్ది ఉత్సవములు ప్రారంభమైనవి. శ్రీ సి.ఎల్.ఎన్. మూర్తి గారు పిఠాపురం జ్యోతి ప్రజ్వలన చేసినారు. తదుపరి మాస్టరు నామమును 1000 పర్యాయములు ప్రాక్టీస్ చేయడం జరిగినది. మెరిడియన్ మరియు భోజనానంతరం సా॥ 4-00 గం॥లకు శ్రీ ఎన్.ఆర్.బి.వి. గారి గురించి వారి యోగ సాధన, వారి శిష్యులను ఈ యోగ మార్గములో నడిపించిన తీరు, కుంభకోణము నందు ఉన్న యోగా స్కూలు పునరుద్ధరించుటలో



C.V.V. (July'10).p65 Shreesai Graphics 2nd Proof 18

వారు చూపిన శ్రద్ధ, యోగ స్కూలును మాస్టర్ సి.వి.వి.గారి లాగా నడిపిన తీరు మొదలగు విషయములు శ్రీ డి.వి.హెచ్.గారు ప్రసంగించగా సాధకులందరు ఎన్నడూ వినని విషయములు తెలుసుకొని సంతోషించిరి.

సాయంత్రం జనరల్ ప్రేయర్ అనంతరం 7-30 గం.లకు శ్రీ వి.వి.రెడ్డి గారు శ్రీరామచంద్ర మిషన్ వరంగల్లు ప్రిసెప్టర్ గారి ప్రసంగము రాజయోగ సమన్వయం అను విషయము ప్రసంగించగా వారికి సత్కారము, తదుపరి, హారతితో ఈ రోజు కార్యక్రమములు సమాప్తమైనవి.

**రెండవ రోజు ది.27-05-2010 గురువారం :**

ఈ రోజున మాస్టరు సి.వి.వి. గారికి అత్యంత ప్రియమైన శిష్యుడు అయిన శ్రీ పోతరాజు నరసింహం పంతులుగారి సంస్మరణగా పి.ఎన్.డేగా జరుపుకొంటిమి. ఉదయం 6-00 ప్రార్థన అనంతరం 9.00 గం. Earth moulding principles 81 నామములు ప్రాక్టీస్ చేయడం జరిగినది. మధ్యాహ్నం మెరిడియన్ మరియు భోజనానంతరం సా॥ 4-00 గం॥ల శ్రీ పోతరాజు నరసింహం పంతులుగారి గురించి, వారికి మాస్టర్ సి.వి.వి. గారికి ఉన్న అత్యంత సన్నిహిత సంబంధము వారు యోగమార్గము అనుసరించిన తీరు, మాస్టరు సి.వి.వి. గారు దేహము వదలిన సమయమున జరిగిన విషయములు, అందు పి.ఎన్.గారి పాత్ర, ఆ తరువాత జరిగిన యోగ సాధనలో కలిగిన పరిణామములు తిరిగి యోగమును మనకు అందించుటలో

చేసిన పి.ఎన్.గారి ప్రయత్నం, ఎంతో హృద్యముగా శ్రీ డి.వి.హెచ్. గారు ప్రసంగించిరి. శ్రీ టి.ఎస్.శాస్త్రి గారు పి.ఎన్. గారి మేనకోడలు, సాధకురాలు అయిన శ్రీమతి సత్యవాణి గారి ద్వారా నిన్న పి.ఎన్.గారి విషయములు తెలియచేయడంతో సభ ముగిసినది. సాయంత్రం జనరల్ ప్రేయర్ అనంతరం 7.30 గం. యోగమిత్రుల శ్రీ డి.వి.శేషారావు గారు మరియు వారి కుమార్తె, మనుమడుతో కలిసి ఆలపించిన మాస్టరు యోగ కీర్తనల సంగీతకచ్చేరి సాధకుల అందరిని అమృత లహరిలో తేలియాడ చేసినది. మాస్టరు గారికి కర్పూర హారతితో ఈ రోజు కార్యక్రమములు సమాప్తి అయినవి.

**3వ రోజు (28-5-2010 శుక్రవారం)**

ఈ రోజు మాస్టరు సి.వి.వి. గారి డైరెక్ట్ మీడియం అయిన శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి గారి సంస్మరణ దినముగా వి.పి.ఎస్. డేగా సెలబ్రేట్ చేసుకొంటిమి.

ఉదయం జనరల్ ప్రేయర్ అనంతరము 9.30 గం. 13 planetary forces, 13 నామములు ప్రాక్టీసు చేసితిమి. 10.15 ని. 'T' Course 84 నామములు మరియు Earth Biographic waves 9 నామములు కూడా ప్రాక్టీస్ చేయించడం జరిగినది. (ఈ నామములు ఎన్.ఆర్.బి.వి.గారి నోట్స్ నుండి సేకరించడం జరిగినది. వారికి శ్రీమతి వెంకమ్మగారు అందచేసినట్లు వినికిడి.)

భోజనాంతరం సా॥ 4.00 గం.ల శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రి గారి యోగ జీవితము వారి స్వీయ రచన ప్రజ్ఞా ప్రభాకరము



C.V.V. (July'10).p65   Shreesai Graphics   2nd Proof   19

నుండి సేకరించిన విషయములు శ్రీ శాస్త్రి గారు అనుసరించిన రోగనివారణ విధానము వారు మాస్టరు గారి యందలి అచంచల విశ్వాసముతో సాధించి యోగ అభివృద్ధి తదితర విషయము శ్రీ డి.వి.హెచ్. గారు ప్రసంగించిరి. సాయంత్రము జనరల్ ప్రేయరు అనంతరము శ్రీ సి.ఎల్.ఎన్. మూర్తి గారు పిఠాపురం గారిచే వారి యోగానుభవములు ప్రభాకరశాస్త్రి గారి శిష్యులు శ్రీ కొత్త రామకోటయ్య గారి ద్వారా వారు దీర్ఘవ్యాధి నుండి స్వస్థులు అయిన విషయములు యధాతధముగా ప్రసంగించిరి. వారికి సన్మానము జరిపిన తదుపరి, హారతితో ఈ రోజు కార్యక్రమములు సమాప్తమైనవి.

**4వ రోజు (29-5-2010 శనివారం) :**

ఈరోజు మాస్టరు సి.వి.వి.గారు నూతన యోగమును మానవాళికి అందించిన రోజు కావున ఈరోజును లింక్ డేగా సెలబ్రేట్ చేసుకొనడం జరిగినది. ఉదయం 6 గం. ప్రార్ధన అనంతరం తిరిగి 9.00 గం. మాస్టరు సి.వి.వి. స్పెషల్ ప్రేయర్స్ మరియు Master Own Adjustments (100 times), Olidere - 9th Name practice చేయడం జరిగినది.

మధ్యాహ్నం భోజనానంతరం 4.00 గం. లింక్ డే గురించి వివరణము 29-5-1910 రోజున జరిగిన యోగ సమావేశ విషయము, చందు కొరకై తెప్పించిన plenty of prana భూమిపై సర్వమానవాళికి అందించిన విధము తదితర విషయములు శ్రీ డి.వి.హెచ్. గారు ప్రసంగించిరి. ఆ తదుపరి వరంగల్లు మాస్టర్

సి.వి.వి. యోగ క్షేత్రమున సంబంధించి వివిధ శాఖలు నడుపుచున్న వారికి మరియు సీనియర్ యోగ సాధకులకు అందరికి నూతన వస్త్రములు, మాస్టరు సి.వి.వి. గారి జ్ఞాపికలతో, శ్రీ డి.వి.హెచ్.గారి దంపతులు ఆశీర్వదించడం జరిగినది. సాయంత్రం 6.00 జనరల్ ప్రేయర్ అనంతరం 8.00 గం.లకు తిరిగి సమావేశమై నూతన యోగారంభము అయిన సమయమున నూరు దీపాలతో మాస్టరు గారి పాదాల ముందు అలంకరించబడి ప్రతి సాధకుడు ఒక్కొక్క వత్తి వెలిగించి ఆనందించినారు. 8.20 ని. ప్రత్యేక ప్రార్ధనలు మరియు 8.30 ఫిజికల్ ఇండిపెండెన్స్ కోర్సు 9 నామములు ప్రాక్టీస్ చేయించడం జరిగినది. ప్రతి సాధకుని హృదయములో మాస్టరు యోగ జ్యోతులు వెలుగుతున్నంత సంతోషపడినారు. మాస్టరు సి.వి.వి.గారికి మహాదీప, కర్పూర దీప హారతులతో ఈనాటి కార్యక్రమములు ముగిసినవి.

**5వ రోజు 30-5-2010 ఆదివారం :**

శతాబ్ది మహోత్సవములో 5వ మణిపూసగా, ఒంగోలు మాస్టరుగా అందరి మదిని దోచి, ప్రధమ వందనం అందుకొంటున్న శ్రీ మైనంపాటి జ్వాలా నరసింహం పంతులుగారి సంస్మరణ గా ఈ రోజు ఎం.ఎన్.డేగా సెలబ్రేట్ చేసుకొంటిమి. ఉదయం జనరల్ ప్రేయర్ అనంతరం 9.00 గం. Healing Prayer Practice, వ్యక్తిగత సమస్యలకు నివారణకై సామూహిక ప్రార్ధనలు చేయడం జరిగినది.



C.V.V. (July'10).p65 Shreesai Graphics 2nd Proof 20

భోనానంతరం సా. 4.00 శ్రీ మైనంపాటి నరసింహం పంతులుగారి జీవిత విశేషాలు వారి యోగ జీవనం, ఒంగోలులో సత్యయోగ సాధక మండలి నడిపిన తీరు, వారు వారి శిష్యులను యోగ సాధనలో తీర్చిదిద్దిన తీరు, జనక మహారాజుతో పోల్చుతూ ఎం.ఎన్.గారు ఒకవైపు యోగ జీవితం, రెండడవైపు న్యాయవాద వృత్తిని నిర్వహించిన మహామహునిగా, వారి పూర్వజన్మ వృత్తాంతము నాడీగ్రంధములోని విషయములు తదితర విశేషములు శ్రీ డి.వి.హెచ్.గారు తన్మయత్వం నొందుచూ సాధకుల అందరిని తన్మయులు చేసినారు వారి ప్రసంగముతో. సాయంత్రం 6.00 జనరల్ ప్రేయర్ అనంతరం 7.00 గం.

వరంగల్లు (పట్టణ మండలి) వివిధ యోగ సంస్థల యోగాచార్యులు, ప్రముఖులను సన్మానించడం జరిగినది. వారిలో ముఖ్యులు :

1) శ్రీ డా॥ వి.బి.ఎస్. శర్మగారు, జ్యోతిష మహామహోపాధ్యాయ పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం విజిటింగ్ ప్రొఫెసర్ వీరి ప్రసంగంలో మాస్టరు సి.వి.వి.గారు చేసిన శుక్ర రెగ్యులేషన్‌కు సంబంధించిన ఖగోళ విషయములు చక్కగా విశదపరచినారు.

2) డా॥ కోవెల సుప్రసన్నాచార్యులు గారు (కాకతీయ విశ్వ విద్యాలయ తెలుగు విభాగ అధిపతులు (రిటైర్డ్)), వరంగల్లు, మాస్టరు గారి నూతన యోగ విధానము పూర్తి అవగాహన కలవారు.

3) డా॥ శ్రీ డి.సంపత్ రాజారాంగారు, M.S.LLB
థియోసాఫికల్ సొసైటి నగర శాఖ కార్యదర్శి, వరంగల్లు
4) శ్రీ డి. పురుషోత్తం గారు, అరవిందాశ్రమము, వరంగల్లు
5) రాజ యోగిని బ్ర.కు.సవిత. బ్రహ్మకుమారి సమాజం సబ్ జోన్ నిర్వాహకురాలు, వరంగల్లు.

రాత్రి 10గం. మాస్టరు గారికి మహా హారతి, శాంతి ప్రార్ధనతో ఈ శతాబ్ది మహోత్సవములు 5 రోజుల కార్యక్రమములు ముగిసినవి.

ఈ 5 రోజుల సమావేశములకు వివిధ ప్రాంతముల నుండి సుమారు 120 మంది సాధకులు హాజరు అయినారు. అనంతపురం, సిరోంచా (MR), హైదరాబాదు, విజయవాడ, ఏలూరు, కరీంనగర్, గరిశకుర్తి, గోదావరిఖని మొదలగు ప్రాంతముల వారు వరంగల్లు స్థానిక సాధకుల అందరు కలసి ఎంతో ఉత్సాహంతో పాల్గొని మాస్టరు గారి దివ్యజీవనంలో పాల్గొనిరి. మాస్టరు గారి కృపకు పాత్రులయినారు. వచ్చిన సాధకులందరికి, మాస్టరు గారి శతాబ్ది ఉత్సవ జ్ఞాపికగా ఫొటోతో దీవించడం జరిగింది. ఈ 5 రోజులు, అల్పాహారం, భోజన, వసతి సౌకర్యముల క్షేత్రమునందే క్షేత్ర నిర్వాహకులు ఏర్పాటు చేసినారు. ఉత్సవముల ముగింపుతో కొత్త ఉత్సాహంతో మాస్టరు గారి కృపాకటాక్షముల నింపిన సంచులతో తిరిగి వారి వారి స్వగ్రామములు చేరిరి.

అంతా మాస్టరు దయ.

టి.యన్.శాస్త్రి, సత్యయోగాశ్రమము, హైదరాబాదు.



C.V.V. (July'10).p65 Shreesai Graphics 2nd Proof 21

# MTA నుండి మీడియములకు సూచనలు - సలహాలు, ఆజ్ఞలు - అనుజ్ఞలు

(Contd. from 03- 2010)

16-12-1914 బుధవారం

ఉ॥ 9-00 నాకు సలహా

డెవలప్‌మెంటు మొదలైననాటి నుండి కూడ, మీడియముల ప్రవృత్తి అనుకూలంగా లేకపోవడం వలన, డిస్ట్రిబ్యూషను (శక్తి ధారను పంచుకోవడం) సన్నగిల్లింది.

అంతేకాక, అందరూ హాజరయితేనే సరయిన పంపకం వీలవుతుందనే ఆలోచనతో, ఆరంభంలో వున్న "ఫ్లో"ని (శక్తిని) నీవు పూర్తిగా పంపడం లేదు. దీని వలన నీవు ఆరంభ శక్తిని అడ్డుకుంటున్నావు. ఇది మంచిది కాదు. ఇక మీదట నీవు నేను చెప్పినట్లుగానే నడుచుకోవాలి.

ప్రతి బ్రీతింగుకూ ఈ క్రింది సామర్థ్యం వుండాలి.

నిముషానికి 213 లక్షల ఫ్లాషులు. (ఒక మెరుపు మెరిస్తే జనియించే శక్తి ఒక ఫ్లాషు.)

ప్రస్తుతం వున్న శక్తి వేగం 700 హెచ్.పి.

కొంతకాలం క్రితం ఇది 16,000 హెచ్.పి. వుంది.

ఆరంభంలో యిది 70 లక్షల హెచ్.పి. వుంది.

ఉ॥ 8-00 మీడియములకు సూచన

గమనిక : ఇది మాస్టర్ M.T.A. నుండి వచ్చింది.

నేను C.V.V. కి ప్రాక్టీసు యిచ్చాను. అది మొదటి రోజు నుండే పని చేసింది. డెవలప్‌మెంటుకు కావలసిన ఎడ్జస్టుమెంటు ఏమిటీ అంటే - గ్రహించి, తట్టుకునే సామర్థ్యం, అది కనుపించింది. ఈ క్షణం వరకూ తట్టుకునే శక్తి ఏ మాత్రం కొరవడలేదు. ఆ శక్తి విపరీతమైన వేగంతో సెకండుకు యెన్నో వైబ్రేషన్లు (ప్రకంపనలు) చొప్పున పెరిగింది. ఆ ప్రకంపనలు 93 రోజుల లోపుననే పూర్తిగా పనిచేసి, బ్రీతింగు ప్రిన్సిపుల్సుగా మారినాయి. ప్రతి యొక్క ప్రక్రియలోను అణువులు వున్నాయి. ఈ అణువులు 'డైరక్టు ఫిల్లింగు' (ఆదిలోని శక్తి డైరక్టుగా శరీరంలోకి రావడం) లో పనిచేస్తూ వున్నాయి. ఈ బ్రీతింగు ప్రిన్సిపుల్సు స్థిరంగా వుంచబడ్డాయి. ఈ బ్రీతింగు ప్రిన్సిపుల్సు గత నాలుగు సంవత్సరాలుగా మీడియములలో పనిచేస్తున్నాయి. ఈ 60లో, 15 ప్రిన్సిపుల్సు మాత్రమే నిలబడగలిగినాయి. అంటే, మీడియముల ప్రగతి నెమ్మదిగా వుండటం వలన, 15 మాత్రమే నిలకడగా పని చేస్తున్నాయి.

కుండలిని పనిచేయడానికి కావలసినంత ప్రకంపనా వేగం మొదటి ప్రిన్సిపుల్‌లోనే వస్తుంది. ఈ బ్రీతింగు సిస్టమునంతటినీ డైరక్టుగా మార్చివేస్తుంది. ఒక్క బ్రీతింగు సహాయంతో, 15,007 లక్షల ప్రకంపనాలను పుట్టించవచ్చును. ఆదిలో పనిచేసే తత్వానికి ఈ ప్రగతితోనే సంపూర్ణ మానవ రూపాలను నిర్మించగల సామర్థ్యం వుంది. మీ మాస్టరుగారికి ప్రస్తుతం వున్న సామర్థ్యంతో ఆయన 15 బ్రీతింగు ప్రిన్సిపుల్సు తోనే పని పూర్తి చేయగలరు.



C.V.V. (July'10).p65 Shreesai Graphics 2nd Proof 22

ఈ ప్రిన్సిపుల్సును నేను వెల్లడించినట్లయితే, మీరు వర్కింగు ద్వారా మీ కర్మ ప్రభావాన్ని పోగొట్టుకోగలరు. కానీ, మీలోని నిరాశా నిస్పృహల కారణంగా మీరు ఆ ప్రిన్సిపుల్సును తెలుసుకోలేని స్థితిలో వున్నారు. ఈ యోగాలైనులో ముందుకు పోవడానికి మీకు క్రొత్త సూచనలు, సూత్రాలు యిస్తున్నాను. ఈ క్రొత్త నిబంధనలు పాటించిన తరువాత, మీలోయెంత వున్నతి కలుగుతుందో చూస్తాను. ఇంత వరకు మీకు యెన్నో సూచనలు ఇచ్చాను. లెక్క ప్రకారం ఇప్పుడు నేను ఇస్తున్నది 162వ సూచన. అన్ని సూచనలు ఆదేశాలక్రిందే లెక్క. ప్రస్తుత స్థితిలో పనిచేసే సామర్థ్యం వాటికి వుంది. ఈరోజు నుండి క్రమశిక్షణాయుతమైన మిలటరీ విధానంలాగా మన యోగాలైను మొదలవుతుంది. పైన చెప్పిన, చెప్పబోయే సూచనలకు లోబడి యీ యోగాలైనులో నడుచుకునే ఉద్దేశ్యం వున్నవారు, తమ అంగీకారాన్ని తెలిపి అదే ప్రకారం చేయాలి.

ఇదంతా యెందుకు చెబుతున్నానంటే, శాస్త్రీయమూ, యాంత్రికమూ, అయిన విధానాన్ని అనుసరించి నేను C.V.V. కి ప్రాక్టీసు యిచ్చాను. ప్రకంపనలు పనిచేసే వేగం సరిగ్గా 6-00 గంటలకు చేసే ప్రాక్టీసుకు యివ్వబడింది. సంపూర్ణ మానవ రూపాన్ని నిర్మించడం కోసం యీ పోర్సు స్థూలంగా ఘనీభవించడానికీ, మానవ దేహంలోని ద్రవపదార్థాన్ని బోరుచేసి, ఆ పదార్థం డెవలప్‌కావడం కోసం దానిలో నింపడానికీ, యీ ఫోర్సుకు కొన్ని గంటలు పడుతుంది. ఇదే ప్రకారంగా, ప్రాక్టీసు

చేసే టైముకు 15 నిముషాలు లేక అర్ధగంటగా నేను నిర్ణయించాను. కొంతమంది మీడియములు అర్ధగంట ఆలస్యంగా వస్తున్నారు, ఆలస్యానికి కారణం ఆఫీసులో యిబ్బంది అని చెప్తున్నారు. అర్ధగంట తరువాత మీడియములు అందరూ ప్రాక్టీసు మొదలు పెట్టినపుడు, జరుగుతున్న ప్రోసెస్ (వర్కింగు విధానం) అందరు మీడియములకూ సరిగా పంపడం కావాలని మాస్టరుగారు సంకల్పిస్తారు. ఒకానొకచోట పనిచేస్తున్న ప్రకంపనల శక్తి ప్లాషులు యింకొకచోటుకు మారుతాయి. ఆ ప్లాషులు మారి సెకండ్ (రెండవ) ప్లాషులుగా తయారయి, ఆరిజిన్ యొక్క తత్త్వాన్ని బయటపెట్టడం కోసం ఆరిజిన్‌ను తాకుతాయి. అలా ఆరిజిన్‌ను తాకిన ప్లాషులు ఫస్ట్ క్యాలిక్యులేషన్లుగా తమను తాము రూపొందిం చుకుంటాయి. ఆరిజన్ ఫస్ట్ క్యాలిక్యులేషను ప్రకారమే పనిచేయవలసి వుంది. అలా పనిచేయగలిగివున్న తత్త్వం పనిచేయడం మొదలయినపుడు, పైన చెప్పుకున్న ప్లాషులు రిటార్టు అవుతాయి. (వెనుకకు తిరిగి వస్తాయి). అపుడవి నెగెటివ్ అవుతాయి. నెగిటివ్ ఫోర్సులు ఎలక్ట్రిక్ ఫోర్సులతో కలిసిపోతాయి. తరువాత ప్రతిబింబిస్తాయి. ఆ తరువాత, తెలిసేలా జరిగే వర్కింగులో మళ్ళీ నెగెటివ్‌గా అవుతాయి. అలా తయారుకావడంలో, యింకా యింకా వచ్చే ప్లాషులకు యివి అడ్డం తగులుతాయి. కానీ, మాస్టరుగారు చేసే కోర్సుల సమయాన్ని మార్చుకోవడం వలన, మాస్టరుగారి వున్నతి 15 బ్రీతింగులకు పడిపోయింది.



C.V.V. (July'10).p65 Shreesai Graphics 2nd Proof 23

ఈ కారణంచేత, సంపూర్ణమైన భౌతికశరీరం నిర్మాణం కావడం ఆలస్యం అవుతుంది. కనుక, స్థూలంలో జరగవలసిన డెవలప్‌మెంటుకోసం యెక్కువమంది మీడియములను నమోదు చేసుకోవాలి. కనీసం యీ పద్ధతిలోనయినా డిస్ట్రిబ్యూషను బాగా జరుగుతుందనినేను అనుకుంటున్నాను. కానీ యిలాకూడా అనుకున్నది నెరవేరలేదు; యెందుకంటే, మీడియములు యెవరికి వాళ్ళు వాళ్ళకు అనుకూలమయిన టైమును యెంచుకుని, ఆ టైముకు ప్రాక్టీసు మొదలుపెట్టారు. కనుక, యోగం ఫలించడమనేది ఆలస్యమవుతుంది. ఈ విషయం మీకందరికీ నేను యిదివరకే చెప్పాను.

కనుక, క్రొత్తరూల్సు ప్రకారం పాత మీడియములు, క్రొత్త మీడియములు సూచించిన ప్రకారం హామీ యిచ్చేవాళ్ళు, కలిసి ప్రాక్టీసును కొనసాగించవచ్చును.

మిగతాది యింకొకసారి. M.T.A.

16-12-1914 బుధవారం

రా॥ 7-30 అందరూ హాజరు - సూచనలు వినడం.

17-12-1994 గురువారం

ఉ॥ 8-00 - సూచన. (సశేషం)

**REGULAR MEMBERS (Contd. 2010)**

1. Sri R. Sambasiva Rao, Vijayawada
2. Smt. Ch. Vijayalakshmi, Petesanagallu
3. Sri M. Satish, Jyothinagar
4. Sri A. Vijaya Reddy, Macherla

5. Smt. Kalanati, Chennai
6. Smt. T. Lakshmikanth, Secunderabad
7. Sri Y.N.S. Choudary, Hyderabad
8. M. Karunakara Rao, Hyderabad

**LIFE MEMBERS (Contd. 2010)**

Sri M. Subrahmaniam, Ongole.

---

**YOGA SCHOOL FRIENDS SOCIETY, KUMBAKONAM**

## MAY CALL DAY CELEBRATIONS ON 28TH, 29TH, 30TH MAY 2010

The May Call Day was celebrated in grand manner with 210 yoga sadhakas, attended from various places like Kumbakonam, Chennai, Chengulpet, Guntur, Sattenapalli, Tenali, Vijayawada, Mangalagiri, Hyderabad, Kurnool, Chittoor, Hindupur, Anantapur, Bellary & Bangalore. Yoga School made all the arrangements for their stay and food.

The May Call Day was coincided with the completion of 100 years of our Yoga & on this occasion, we had special prayers.

In memory of Centenary year, one more Prayer Hall in the 2nd floor of our yoga school was dedicated to Master C.V.V. on the occasion. The prayer hall has come up nicely and it can easily accommodate 100 members. The prayer hall was built & completed within 2 months at the cost of Rs. 4.5 lacs. This is possible with the full co-operation of our yoga sadhakas. May Call Prayers were held in the ground floor and 2nd floor, our friends were seated in both the floors and the experience was very good. The 1st floor was meant for resting. It was concluded on 30th May with morning prayers and Shanthi prayers.



C.V.V. (July'10).p65 Shreesai Graphics 2nd Proof 24

**INVITATION FOR AUGUST CALL 2010**

We invite you all for the August Call 2010 which will be held on the evening of 3rd August to morning prayers of 5th August at our Yoga School, Kumbakonam. Special prayers will be held on the occasion.

On the ocasion of Centenary year, all the yoga sadhakas are requested to participate in the prayers and make the event grand success.

**LOTUS CONGREGATION 2010 & CENTENARY YEAR CELEBRATION**

You are all aware that this year Lotus Congregation & Centenary Celebrations will be held in Kumbakonam.

It was with the intension that good participation from all regions the Congregation is fixed on Saturday the 2nd October & Sunday the 3rd October 2010 at Raya's Mahal. It is the biggest Kalyanamantapam in Kumbakonam City. We are making all arrangement for comfortable stay for 2 days. The venue is 1.5 k.m. from Railway Station and 1 k.m. from Bus Stand.

This congreation is one of the important event and we request all our Sadhakas can plan well in advance to book their rail / bus tickets.

Separate invitation will be sent to all the centres and available addresses. In case of short or non receipt of the invitation please get it from the centre. You can take Xerox copies in case of shortage. And also the centres are requested to inform us well in advance as how many are participating for the event. Accordingly we can make arrangements.

**(C.S.Jaikumar), C.L.C.C.**